క్లుప్తంగా

గురుకులంలో తనిఖీ



మడికొండ: మడికొండ శివారులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట సామగ్రి, ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ పాటిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. డైనింగ్ హాల్ ఎదుట వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సీపీఎం శిక్షణ తరగతులు

ఖిలా వరంగల్: వరంగల్ ఉర్సు గుట్ట వద్ద సీపీఎం వరంగల్ జిల్లా కార్యాలయంలో రామన్నపేట, కరీమాబాద్ ప్రాంతాల పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. శిక్షణ తరగతుల ప్రిన్సిపాల్‌గా పార్టీ ఏరియా కార్యదర్శి సింగారపు బాబు వ్యవహరించారు. ఈ సందర్భంగా శాస్త్రీయ ఆలోచన అనే అంశంపై సీనియర్ నాయకుడు టి.ఉప్పలయ్య బోధించారు. అనంతరం గడ్డం రమేష్ ప్రసంగించారు. అభివృద్ధి అంతా శ్రమ మూలంగానే జరిగిందని వివరించారు. కార్యక్రమంలో అరూరి కుమార్, గున్నాల ప్రభాకర్, అప్పాజీ వాణి, రెడ్డి, చీర కవిత, దివ్య, ఆలం, సింగారపు కృష్ణ, దుర్గయ్య పాల్గొన్నారు.

ఘనంగా గోపూజలు



హన్మకొండ కల్చరల్: కృష్ణాష్టమి పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా గోపూజలు శనివారం జరిగాయి. హనుమకొండ బాలసముద్రం కూరగాయల మార్కెట్‌లోని లక్ష్మీగణపతి దేవాలయంలో గోపూజలు నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకుడు రామిరెడ్డి కృష్ణమూర్తి, టీటీడీ కల్యాణ మండపం మేనేజర్ కనపర్తి రఘువీర్, ఎస్వీబీసీ వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ పొట్లపల్లి శ్రీనివాసరావు, కమిటీ బాధ్యుడు రఘునాథ్ పాల్గొన్నారు.

ఎర్రగట్టు గుట్టలో..



హసన్‌పర్తి: వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని గోశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శనివారం నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని గోశాలలో గోపూజ నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు సంద్రు నాగేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పురవర్ధన్, జోన్ చైర్మన్లు నాగమళ్ల సుధీర్, వెలగందుల భీష్మనాథం, గౌరిశెట్టి కృష్ణమూర్తి, శ్యాంసుందర్, రమేష్, భానుప్రకాష్, సత్యప్రకాష్, నిరోషా, రేణుక, లక్ష్మి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

బాలుర అప్పగింత



ఖిలా వరంగల్: వరంగల్ రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాం -2పై ఉన్న ఇద్దరు బాలురను జీఆర్పీ పోలీసులు హనుమకొండ చైల్డ్ వెల్ఫేర్ సంస్థ ప్రతినిధి సుష్మకు అప్పగించారు. జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సురేందర్ తెలిపిన వివరాల ప్రకారం నెక్కొండకు చెందిన శివునతూరి రూదాస్, సుభాస్ రూదాస్ తండ్రి వెస్ట్ బెంగాల్‌కు ఇటీవల వెళ్లగా, వారు కూడా వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఆ బాలురను సంరక్షణ కేంద్రానికి శనివారం అప్పగించారు. కార్యక్రమంలో జీఆర్పీ కానిస్టేబుల్ నాగరాజు, విక్రమ్ పాల్గొన్నారు.

భగవద్గీత చేరువ చేసేందుకు..



హన్మకొండ: భగవద్గీతకు మరింత చేరువయ్యే సందర్భమే శ్రీకృష్ణ జన్మాష్టమి అని త్రైత సిద్ధాంతం, ఇందు జ్ఞాన వేదిక జమ్మికుంట శాఖ వ్యవస్థాపకుడు వెంకటాచార్యులు అన్నారు. హనుమకొండ వెంకటేశ్వర కాలనీలో త్రైత సిద్ధాంతం, ఇందు జ్ఞాన వేదిక జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుడి గీత బోధన ప్రజలందరికీ తెలియజేయడమే తమ ధ్యేయమన్నారు. ఆరు రోజుల పాటు నిర్వహించనున్న వేడుకలకు ప్రజలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శశికాంత్, వెంకట్, రాధిక, రాజు, భార్గవి, కవిత, దివ్య, రాజలింగం పాల్గొన్నారు.

పల్లె దవాఖానా.. ప్రారంభమెప్పుడో?

- నార్లపూర్‌లో సిబ్బంది కొరత
- కంఠాత్మకూరులో కరువైన భవనం
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు



ప్రారంభంకాని కంఠాత్మకూరు పల్లె దవాఖానా నూతన భవనం

నడికూడ : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడంతో పాటు వైద్య సదుపాయాన్ని చేరువ చేసేందుకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పల్లె దవాఖానాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అందులో మెడికల్ ఆఫీసర్, ఇద్దరు ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు విధులు నిర్వర్తిస్తూ 12 రకాల వైద్య సేవలందించాలని అప్పటి ప్రభుత్వం ఆదేశించింది.

నెరవేరని లక్ష్యం

మండలంలోని నార్లపూర్, కంఠాత్మకూరు గ్రామాల్లో పల్లె దవాఖానాల భవనాలు నిర్మించారు. అయితే నార్లపూర్ పల్లె దవాఖానా నుంచి వైద్యసేవలు ప్రారంభమైనప్పటికీ సిబ్బంది కొరత వల్ల కేవలం గర్భిణులు, పిల్లలకు అవసరమైన టీకాలు మాత్రమే ఇస్తున్నారు. కాగా కంఠాత్మకూరు గ్రామంలో పల్లె దవాఖానా భవనం నిర్మించినప్పటికీ ప్రారంభించకపోవడంతో వైద్య సిబ్బంది గ్రామ పంచాయతీ నుంచే సేవలు అందిస్తున్నారు. ఇప్పటికైనా వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు స్పందించి నూతన భవనం ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, పల్లె దవాఖానా భవనాన్ని ప్రారంభించి వైద్య సేవలు చేరువచేయాలని అంటున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

గ్రామంలో నూతనంగా పల్లె దవాఖానా భవనం నిర్మించి రెండేళ్లు అవుతుంది. కానీ భవనం ప్రారంభించకపోవడంతో ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు గ్రామ పంచాయతీ ఆవరణలో ఉంటూ అక్కడి నుంచే వైద్యసేవలు అందిస్తున్నారు. పాలకులు స్పందించి భవనాన్ని ప్రారంభించి వైద్యసేవలు అందించాలి. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నుంచి రక్షించాలి.

– గుడికందుల శివ కుమార్, కంఠాత్మకూరు

మల్లక్‌పల్లిలో పేకాటరాయుళ్ల అరెస్ట్

ధర్మసాగర్ : మండలంలోని మల్లక్‌పల్లి గ్రామ శివారులో పేకాడుతున్న ఐదుగురిని పట్టుకున్నట్లు ఎస్సై జానీపాషా శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మల్లక్‌పల్లిలో పేకాడుతున్నారని సమాచారం వచ్చిందన్నారు. దీంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా పేకాడుతున్న ఎనిమిది మందిలో ముగ్గురు పారిపోగా ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. వారి నుంచి పేకముక్కలు, రూ.11,170 నగదు, 4 ద్విచక్ర వాహనాలు, 4 ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మానుపాటి వెంకన్న, మానుపాటి సంపత్, మానుపాటి రాజశేఖర్, నాగరాజు, మడ్డి మధును అరెస్టు చేయగా ఐనవోలు మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన నాతి చందు, ఇలాసారపు హరిప్రసాద్, మల్లక్‌పల్లికి చెందిన మానుపాటి హరి పరారీలో ఉన్నట్లు తెలిపారు. దాడుల్లో ఎస్సై నరసింహారావు, సిబ్బంది భిక్షపతి, కరుణాకర్, రాఘవేందర్, కుమారస్వామి పాల్గొన్నారు.



పేకాడుతున్నవారిని పట్టుకున్న పోలీసులు

వాజ్‌పేయి వర్ధంతి



కమలాపూర్ : భారతరత్న, భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతిని శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కమలాపూర్‌లోని తన నివాసంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు.

ముకుందా.. ముకుందా

- ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు
- ఉట్టి కొట్టి యువకుల కేరింతలు
- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

శాయంపేట : మండల కేంద్రంలోని శ్రీమత్స్యగిరి స్వామి దేవాలయంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకుడు ఆరుట్ల కృష్ణమాచార్యులు శ్రీకృష్ణుడి పంచలోహ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పలువురిని అలరించారు. అనంతరం పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్ల వద్ద ఉట్లు కొట్టి కేరింతలు వేశారు. పద్మశాలి యువసేన అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐనవోలు : మండలంలోని ఒంటిమామిడిపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రత్యేక పూజలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలను స్థానికులు నిర్వహించారు. శ్రీకృష్ణయాదవ్ యూత్ నాయకులు కేక్ కట్‌చేసి ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు గోపిక, కృష్ణుని వేషధారణలో అలరించారు.

దామెర : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో తయారు చేసి సంబురాలు జరుపుకొన్నారు.



ఐనవోలు : శ్రీకృష్ణాష్టమి సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న యూత్ సభ్యులు



దామెర : కృష్ణుడి వేషధారణలో బాలుడు



ఐనవోలులో..



శాయంపేట : ఉట్టి కొడుతున్న యువకులు

సంక్షిప్తంగా

మిత్రుల చేయూత



ఆత్మకూరు : మండల కేంద్రానికి చెందిన మేడిపల్లి రాజేష్ శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. అతడితో కలిసి 1996–97లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు రాజేష్ మృతదేహానికి నివాళులర్పించారు. అంత్యక్రియల కోసం రూ.20వేలు తక్షణ సాయంగా అందించారు. భగవాన్‌రెడ్డి, బాలకృష్ణ, జితేందర్, దేవేందర్, కుమారస్వామి, రాజమౌళి, రమేష్, మల్లికార్జున్, సతీష్, కర్ణాకర్‌రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

ప్రభుదేవ్‌కు సన్మానం



ధర్మసాగర్ : ఈనెల 4వ తేదీన నిర్వహించిన సౌత్ జోన్ తెలంగాణ స్టేట్ మీట్ 16వ విభాగంలో వెయ్యి మీటర్ల రిలే పరుగు పందెంలో ప్రథమస్థానంలో నిలిచిన మండల కేంద్రానికి చెందిన ప్రభుదేవ్‌ను మండలానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామస్తులు శనివారం సన్మానించారు. త్వరలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. నక్క హరిబాబు, రాజు, భానుచందర్, ప్రవీణ్‌కుమార్, వేణు ఉన్నారు.

వాహనాల బ్యాటరీలు చోరీ

నడికూడ : మండలంలోని కంఠాత్మకూరు గ్రామంలో ఇటీవల వరుస చోరీలతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. బాధితుల తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌తో పాటు గ్రామానికి చెందిన సుమన్ ట్రాక్టర్ నుంచి బ్యాటరీలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ తరలింపు



నడికూడ : మండల కేంద్రంలోని గొల్లపల్లి లోలెవల్ బ్రిడ్జి సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను తక్కువ ఎత్తులో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా ఈనెల 9వ తేదీన సాక్షి దినపత్రికలో 'ప్రమాదమని తెలిసినా పట్టించుకోరా?' అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్‌శాఖ అధికారులు శనివారం ట్రాన్స్‌ఫార్మర్‌ను బ్రిడ్జికి దూరంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి కృషిచేసిన సాక్షికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి ఎఫెక్ట్..

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

నడికూడ : టాటా ఏసీ, బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని కంఠాత్మకూరు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. రామకృష్ణపూర్ గ్రామానికి చెందిన పెండ్లి సాయి తేజ, పెండ్లి శ్రీరామ్ బైక్‌పై రామకృష్ణపూర్ నుంచి కంఠాత్మకూరుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో గ్రామ శివారులోకి రాగానే టాటా ఏసీ వాహనం వెనుకకు తీస్తున్న డ్రైవర్ బైక్‌ను గమనించలేదు. దీంతో బైక్‌ను ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న సాయి తేజ, శ్రీరామ్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

'భద్రకాళి'కి బస్సు సౌకర్యం



బస్సును ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రావు, సునీత

హన్మకొండ కల్చరల్: భద్రకాళి అమ్మవారిని దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం వరంగల్ రైల్వేస్టేషన్ నుంచి వయా భద్రకాళి దేవస్థానం మీదుగా కాజీపేట రైల్వేస్టేషన్ వరకు బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు. ఈ మేరకు భద్రకాళి ఆలయ ఆవరణలో టీఎస్ఆర్టీసీ కొత్త బస్సును కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బత్తిని శ్రీనివాస్‌రావు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డాక్టర్ బండారు సుబ్రహ్మణ్యం, దేవాలయ ఈఓ రామల సునీత, అర్చకుడు భద్రకాళి శేషు, పర్యవేక్షకుడు అద్దంకి విజయ్‌కుమార్, సిబ్బంది, అర్చకులు, ధర్మకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పేరిణి నాట్య పరీక్షలు



హన్మకొండ కల్చరల్: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, వరంగల్ నటరాజ కళాకృష్ణ నృత్యజ్యోతి అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో పేరిణి నాట్యంలో శిక్షణ పొందుతున్న వివిధ జిల్లాలకు చెందిన కళాకారులకు శనివారం పోటీలు నిర్వహించారు. వరంగల్‌లోని నృత్య జ్యోతి అకాడమీలో ప్రథమ, ద్వితీయ స్థాయిలలో ప్రాయోగికం, మౌఖిక పరీక్షలు నిర్వహించారు. చీఫ్ ఎగ్జామినర్‌గా అకాడమీ నిర్వాహకుడు గజ్జెల రంజిత్ కుమార్, మౌఖిక పరీక్షలకు ఎక్స్‌టర్నల్‌గా విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల పేరిణి నాట్య అధ్యాపకురాలు చాతరాజు నవ్యజ, ప్రాయోగిక పరీక్షకు ఇంటర్నల్‌గా పేరిణి నాట్య గురువు గిర్నే సంతోష్‌కుమార్ విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ వరంగల్‌లోని నాగార్జున హైస్కూల్‌లో ఆదివారం ఉదయం వివిధ స్థాయిలలో పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు.

భీంపల్లి వాసులకు మంత్రి 'బండి' హామీ



మంత్రికి సమస్యలు తెలుపుతున్న భీంపల్లి గ్రామస్తులు

కమలాపూర్ : గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కమలాపూర్ మండలంలోని భీంపల్లి వాసులు శనివారం ఆయనను కరీంనగర్‌లో కలిసి సమస్యలు విన్నవించారు. దీంతో స్పందించిన బండి సంజయ్ 15 రోజుల్లో భీంపల్లికి స్వర్గరథం, ఓపెన్ జిమ్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా కమలాపూర్ మండలానికి చెందిన జర్నలిస్టులు బండి సంజయ్‌ను కలిసి డబుల్ బెడ్రూం ఇళ్ల చుట్టూ ప్రహరీ, బోర్ ఏర్పాటుకు కృషిచేయాలని కోరగా స్పందించిన ఆయన తక్షణమే వాటిని మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. బీజేపీ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్, నాయకులు భూపతి ప్రవీణ్, వాసాల సత్యం, సులుగూరి శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్, సముద్రాల మొగిలి, రవీందర్, సుధాకర్, కొమురయ్య, రంజిత్, సాగర్, రాంప్రసాద్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- వైద్యులు కిషన్‌రావు, మసూద్

దామెర : దీర్ఘకాలిక వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని రెడ్‌క్రాస్ వైద్యులు కిషన్‌రావు, మహ్మద్ తయార్‌మసూద్ అన్నారు. ల్యాదెళ్లలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ, షుగర్‌ను నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. ప్రతి నెల పరీక్షలు చేసుకుని వైద్యుల సలహాలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గుల్లెపల్లి శివకుమార్, గంగాధర్, సతీష్, శ్రీకాంత్, నర్సింహచారి, వర్షిత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ల్యాదెళ్లలో వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

రూఫ్‌టాప్ సర్వే చేపట్టిన అధికారులు



ఎంపీడీఓ కార్యాలయంలో రూఫ్‌టాప్ సర్వే చేస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు

శాయంపేట : మండలంలోని అన్ని ప్రభుత్వ భవనాల రూఫ్‌టాప్‌ల కొలతలు చేపట్టినట్లు విద్యుత్ శాఖ ఏఈ చందూలాల్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని తహసీల్దార్, ఎంపీడీఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్, గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లు, స్మశాన వాటికల్లో ఉన్న భవనాల రూఫ్‌టాప్ సర్వే నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. 24 గ్రామాల్లో గల ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సోలార్ ప్యానెల్స్ బిగించడం కోసం ఈ సర్వే చేస్తున్నట్లు ఏఈ తెలిపారు. ఆయన వెంట లైన్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్, జేఎల్ఎం విష్ణు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

ఐనవోలు : రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి న్యాయం చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండల కేంద్రంలో దెబ్బతిన్న ఇళ్లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ నరసింహగౌడ్ మాట్లాడుతూ.. ఇళ్లు లేక శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివాసం ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు మంజూరు చేసి అర్హులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. వర్షాల కారణంగా చాలా మంది ఇళ్లు దెబ్బతిన్నాయని వారిని గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి మహేశ్వర్, మండల ఉపాధ్యక్షుడు రాజేష్, నాగరాజు, శ్రీకాంత్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదన్నపేటకు బస్సు సౌకర్యం కల్పించాలి



ఆర్టీసీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

కమలాపూర్ : మండలంలోని మాదన్నపేటకు బస్సు సౌకర్యం కల్పించాలని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్‌ను మాదన్నపేట గ్రామస్తులు కోరారు. ఈ మేరకు డిపో కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందించారు. తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక పరకాల, హనుమకొండకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పరకాల నుంచి హనుమకొండకు వెళ్లే బస్సులను శనిగరం, మాదన్నపేట, గూనిపర్తి, అంబాల మీదుగా నడపాలని కోరారు. అదే విధంగా మాదన్నపేట గ్రామస్తుల విన్నపం మేరకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచంద్రను స్వయంగా కలిసి మాదన్నపేటకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన డిపో మేనేజర్ సోమవారం ఆయా గ్రామాలకు వెళ్లి రూట్ మ్యాప్ పరిశీలించి బస్సులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కత్తి రమేష్, గ్రామస్తులు రాజయ్య, రమాదేవి, వినోద, స్వరూప, తేజస్విని, ఓదెలక్ష్మి, మౌనిక పాల్గొన్నారు.

భజన మండలి సభ్యుల నగర సంకీర్తన



పత్తిపాకలో నగర సంకీర్తన చేస్తున్న భజన మండలి సభ్యులు

శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన శ్రీరామాంజనేయ భజన మండలి సభ్యులు, శ్రీరామదాసు భజన జిల్లా అధ్యక్షుడు మాందాడి రాజు ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమిని సందర్భంగా శనివారం నగర సంకీర్తన చేపట్టారు. ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు గ్రామంలో తిరుగూ భక్తి గీతాలు ఆలపించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ స్వామివారి ఆశీర్వాదం పొందారు. భజన మండలి సభ్యులు సదానందం, రాజు, కుమారస్వామి, రమేశ్, మహేందర్, సాంబరెడ్డి, రవి, ప్రభాకర్‌రెడ్డి, శంకర్, శ్రీధర్, రాంరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.